విశాలాంధ్ర

శ్రీ పొట్టిశ్రీరాములు
నెల్లూరు జిల్లా

గ్రామీణ రోడ్ల నిర్మాణ పనులకు రూ.7.50 కోట్లు నిధులు : ఎంపి

విశాలాంధ్ర బ్యూరో - నెల్లూరు : నెల్లూరు మండలంలోని కొండ్లపూడి గ్రామంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాల్లో భాగంగా మంగళ వారం నెల్లూరు పార్లమెంట్ సభ్యులు రూరల్ ఇంచార్జీ ఆదాలప్రభాకరెడ్డి 33/11కెవివిద్యుత్తు కేంద్రాన్ని ప్రారంభించారు.గ్రామంలో ఎటువంటివి ద్యుత్తు సమస్యలుతలెత్తకుండాఉన్నందుకునూతనంగావిద్యుత్ సబ్ స్టేషను ఏర్పాటు చేయడం జరిగిందని ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి తెలిపారు. సందర్భంగా ఎంపీ ఆదాల మాట్లా డుతూ కొండ్లపూడి గ్రామంలో నిర్మిస్తున్న జగనన్న కాలనీ ఫేస్ టూ కు 11 కెవి, అక్క చెరువుపాడు గ్రామంలో జరుగుతున్న కన్స్ట్రక్షన్‌కు 11 కెవి విద్యుత్తు సబ్ స్టేషన్స్ ను నిర్మాణం చేపడం జరిగి ందన్నారు, అదేవిధంగాకొండ్లపూడి గ్రామానికి సంబంధించినఅగ్రికల్చర్కు ఇటువంటి కరెంటు సమస్యలు లేకుండాచేయడం జరిగిందన్నారు.కోడూరుపాడుగ్రామంలోకూడా విద్యుత్ సబ్‌స్టేషన్ నిర్మాణంకు పనులు జరుగుతున్నాయని ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డితెలి పారు.రూరల్ లోనిఅన్ని గ్రా మాలకు విద్యుత్ సమస్య లేకుండా పరిష్కరించే దిశగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. గ్రామీణ రోడ్ల మరమ్మతులకు ఏడున్నర కోట్ల రూపాయలు నిధులు కేటాయించడం జరిగిందని ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ డీసీసీబీ అధ్యక్షులు ఆనం విజయ కుమార్ రెడ్డి, నెల్లూరు విజయ డైరీ చైర్మన్ కొండ్రేడ్డి రంగారెడ్డి,ఎంపీపీ బూడిద విజయకుమార్, కొండ్లపూడి గ్రామ వైఎస్ఆర్సిపి నాయకులు అల్లం సునీల్, గోళ్ళ ఉదయ భాస్కర్, ఎరగాల పెం చలయ్య, అల్లం ప్రవీణ్, మద్దాలి సుబ్బారెడ్డి తదితరులతో పాటు వైఎస్ఆర్సిపి నాయకులు స్వర్ణ వెం కయ్య, నరసిం హారావు,చెన్నారెడ్డినవీన్‌కుమార్‌రెడ్డి, జడ్పిటిసి సభ్యులు మల్లు సుధాకర్ రెడ్డి, మంగళపూడి శ్రీకాంత్ రెడ్డి పాలకీర్తి రవికుమార్, వేలూరు శ్రీధర్ రెడ్డి, వేలూరు శివ సునీల్ కు మార్ రెడ్డి, రొంపిచర్ల సుబ్బారెడ్డి, ఏపీఎస్ రెడ్డి బోయిల్లా ఆదిరెడ్డి, కొండేటి శివారెడ్డి, నెల్లూరు పవన్ కుమార్ రెడ్డి, షేక్ రియాజ్, పాతపాటి పుల్లారెడ్డి,చంద్రమౌళి, కెవి రాఘవేంద్ర, పిండి సురేష్, పొట్ట విజయ్ కుమాం రెడ్డి, కార్పొరేటర్లు ఒరిస్సాశ్రీనివాసులురెడ్డి, తాళ్లూరుఅవినాష్,కో ఆప్షన్ సభ్యురాలు సయ్యద్ మోబి నా, వైఎస్ఆర్సిపి మహిళ నాయకురాలు మంగమూరు భార్గవి రెడ్డి, నం దూరి హరిత రెడ్డి, ఆరవ కామాక్షి,చంద్రారెడ్డి,అబుబకర్‌ఓ.మురళీమోహన్‌రెడ్డి,ఎం.రామయ్య, నాయబ్ రసూల్, విద్యుత్ శాఖఅధికారులు,సిబ్బంది,కొండ్లపూడిగ్రామవార్డు సచివాలయ సిబ్బంది ,వాలంటీర్లు,స్థానిక వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

శరవేగంగా అంకాలమ్మ తల్లి దేవస్థాన నిర్మాణపు పనులు

సుమారు 6 కోట్ల పైచిలుకు వ్యయంతో నిర్మాణం
అత్యంత సుందరమైన శిల్పకళ నైపుణ్యంతో దేవత మూర్తుల ప్రతిమలు

విశాలాంధ్ర - వరికుంటపాడు: మండలంలోని పెద్దిరెడ్డిపల్లి పంచాయతీ పరిధిలో గల శ్రీశ్రీ అంకాలమ్మ తల్లి ఎన్నో విశిష్టతలకు మారుపేరుగా , కోరిన కోరికలు తీర్చే కొంగు బంగారంగా అంకాలమ్మ తల్లిని గ్రామస్తులు, చుట్టుపక్కల గ్రామస్తులు కూడా దర్శించుకుని మొక్కులు తీర్చుకు ంటారు. ఇక్కడ జరిగే తిరుణాల్ల వేడుకల కు మండలంలోని పలు గ్రామాల నుంచే కాకుండా సుదూర ప్రాంతాల నుంచి కూడా భక్తులు భారీగా తరలివచ్చి అమ్మవారికి ప్రత్యేక పూజలు నైవే ద్యాలు సమర్పిస్తారు. పాత దేవస్థానం స్థానాన కొత్త దేవస్థానం నిర్మించాలని గ్రామస్తులు నిర్ణయిం చుకున్న పిదప గ్రామస్తుల పూర్తి సహకారం, పెద్దిరెడ్డిపల్లె కు చెందిన ఇతర ప్రాంతాల్లో వ్యాపారాలు నిర్వహిస్తున్న పలువురు భారీ స్థాయిలో సహకరించినందువల్ల ఇంత భారీ స్థాయిలో దేవస్థాన నిర్మాణం రూపుదిద్దుకుం టుం దని గ్రామస్తులన్నారు. అత్యంత పేరుగాంచిన శిల్పులు చేత దేవతామూర్తుల విగ్రహాల నిర్మాణం జరుగుతుందని అన్నారు. రాబోవు నాలుగు నెలల్లో దేవస్థాన నిర్మాణం పూర్తిచేసుకుని అంగరంగ వైభవంగా ప్రతిష్ట మహెూత్సవం జరుగుతుందని స్థానికులు తెలిపారు.

ఆరోగ్యవంతమైన సమాజమే లక్ష్యం

విశాలాంధ్ర - బుచ్చిరెడ్డిపాలెం: ఆరోగ్యవంతమైన సమాజమే లక్ష్యంగా పిల్లలకు ఆరోగ్యం పట్ల అవగాహన కల్పించాలని మండల విద్యాశాఖ అధికారి పి.వి.రత్నం అన్నారు. బుచ్చిరెడ్డిపాలెం మండ లంలోని ఆరు పాఠశాలల్లో డెటాల్ హైజీన్ ఒలింపియాడ్ 2.0 పరీక్షను మంగళవారం నిర్వ హించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రామచంద్రాపురం ప్రాథమికోన్నత పాఠశాల, బెజవాడ బుజ్జమ్మ జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల, డిఎల్ ఎన్ ఆర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల, పెనుబల్లి,దామరమడుగు ఉన్నత పాఠశాలలు, బాలయోగి గురుకులంలో మంగళవారం పరీక్షను నిర్వహించి జ్ఞాపికలు అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ డెటాల్ బనేగా స్వస్థ ఇండియా సహకారంతో అవగాహన కార్యక్ర మాలు ప్రతి పాఠశాలలో నిర్వహించామన్నారు. ప్రతి ఒక్కరూ వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత పాటించాలని, మలమూత్ర విసర్జన చేసిన తర్వాత, భోజనానికి ముందు 20 సెకండ్ల పాటు చేతులు శుభ్రం చేసుకోవాలన్నారు. ఈనెల 1వ తేదీ నుండి 15వ తేదీ వరకు స్వచ్ఛతా పక్వాడా పక్షోత్స వాలు నిర్వహించి వ్యాసరచన,వక్తృత్వ, చిత్రలేఖన పోటీల ద్వారా పిల్లలకు అవగాహన కల్పిస్తున్నా మ్మన్నారు. పరిశుభ్రతను అలవాటుగా మార్చడం వలన డెంగీ, మలేరియా,టైఫాయిడ్ వంటి వ్యాధులు దరి చేరవని తెలిపారు..ఈ కార్యక్రమంలో జిల్లా రిసోర్స్ గ్రూప్ సభ్యులు గండికోట సుధీర్ కుమార్, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, సిఆర్పిలు, పాల్గొన్నారు.

16న ఏపీఈజెయు సభ్యత్వ నమోదు కార్యక్రమం

విశాలాంధ్ర-నెల్లూరు సిటీ: ఆంధ్రప్రదేశ్ ఎడిటర్స్ అండ్ జర్నలిస్ట్స్ యూనియన్ శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా కమిటీకి సంబంధించిన సభ్యత్వ నమోదు కార్యక్రమం ఈనెల 16,17 తేదీలలో చేపట్టనునట్లు ఆయూనియన్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఉడతా రామ కృష్ణ, పిగిలం నాగేంద్ర తెలిపారు. స్థానిక ప్రెస్ క్లబ్ లో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. నగరంలోని తిరుమల తిరుపతి దేవస్థానం కళ్యాణ మండపం, ఎల్ఐసి ప్రధాన కార్యాలయం ఎదురుగా ఉన్న సి.సి. ఎస్ నగర్ లోని 'స్లైడ్ న్యూస్' మాస పత్రిక కార్యాలయంలో రెండు రోజుల నమోదు కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు. ఉదయం నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు కార్యక్రమం నిర్వహిస్తామని తెలిపారు. ఎడిటర్లు, స్టాఫ్ రిపోర్టర్లు, సబ్ ఎడిట ర్లు, జర్నలిస్టులు, వీడియో జర్నలిస్టులు, ఫోటో జర్నలిస్టులు సభ్యత్వాలు స్వీకరించాలని పిలుపు నిచ్చారు. యూనియన్ లో ఉన్న పాత సభ్యులు, సభ్యత్వం పునరుద్ధరణకు 50 రూపాయలు, కొత్తగా సభ్యులుగా యూనియన్ లో చేరే వారు 150 రూపాయలు చెల్లించి తగు రసీదు పొందాలని కోరా రు. సభ్యత్వాల నమోదు అయిన వెంటనే 5వ జిల్లా మహాసభను త్వరలో నిర్వహించనున్నామని తెలి పారు. ఈ సమావేశంలో యూనియన్ కోశాధికారి తుమ్మా రమేష్, రాష్ట్ర నాయకులు పి.జే.రమేష్ రెడ్డి, ఎస్డీ జావీద్, సలహాదారు జి.ప్రతాప్ రెడ్డి, ఉపాధ్యక్షులు సి.హెచ్. సరళమ్మ, డి. వరప్రసాద్, కార్యదర్శి మధుసూదన్ రావు, కమిటీ సభ్యులు షేక్ రిజ్వాన్, కూరకు గోపి తదితరులు పాల్గొన్నారు.

నూతన పెన్షన్ల పంపిణీ

విశాలాంధ్ర - జలదంకి: మండల కేంద్రమైన జలదంకిలో మంగళవారం నూతన పెన్షన్లు సచివాలయాల కన్వీనర్ తిప్పారెడ్డి ఇందిరమ్మ చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందజేయాలన్నదే ముఖ్యమంత్రి జగనన్న ఆశయమన్నారు. సచివాలయ వ్యవస్థతో పాలన ప్రజల ముంగిటకే చేరిందన్నారు. గతంలో ఏమైనా సర్టిఫికెట్లు కావాలన్నా, రెవెన్యూ పరంగా ఏమైనా సమస్యలున్న మండల కార్యాలయాలకు వెళ్లాల్సి వచ్చేదని, జగనన్న పాలనలో సచివాలయ వ్యవస్థ ప్రారంభంతో ప్రజలు నివసించే గ్రామాలలోనే వారికి అన్ని రకాల సేవలు అందుతున్నాయి అన్నారు. ఈ కార్యక్రమంలో జలదంకి బిట్ 1 సచివాలయ కన్వీనర్ వాకా శ్రీనివాసులురెడ్డి, బిట్ టు సచివాలయ కన్వీనర్ గోసు మధు, వెల్ఫేర్ అసిస్టెంట్లు సుధాకర్ రెడ్డి, అంజయ్య, డిజిటల్ అసిస్టెంట్ రాజకుమార్, సచివాలయ సిబ్బంది, నాయకులు గున్నంరెడ్డి కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు

నిర్ధేశించిన షెడ్యూల్ ప్రకారం ఓటర్ల జాబితా పూర్తిచేయాలి

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు : ఓటర్ల జాబితాల ప్రత్యేక సంక్షిప్త సవరణ కార్యక్రమాన్నిపటిష్టంగానిర్వహించడంతో పాటు నిర్దేశించిన షెడ్యూల్ ప్రకారం పూర్తి చేయాలని రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి ముకేశ్ కుమార్ మీనా,జిల్లా కలెక్టర్లను ఆదేశించారు.మంగళవారం విజయవాడ ఎన్నికల ప్రధాన అధికారి కార్యాలయం నుండి రాష్ట్ర చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లతో సమావేశమై ఓటర్ల జాబితాల ప్రత్యేక సంక్షిప్త సవరణ కార్యక్రమంలో భాగంగారీ వెరిఫికేషన్‌ఆఫ్ డిలీషన్స్, రాజకీయ పార్టీలు సమర్పించిన చనిపోయిన, డూప్లికేట్, బోగస్ ఓట్ల జాబితాపై వివరణ,హౌస్టు హౌస్ వెరిఫికేషన్, ఎపిక్ జనరేషన్ అండ్ స్టేటస్, పెండింగ్ లో ఉన్న ఫారం -6,7,8 వివరాలు తదితర అంశాలపై సమీక్ష నిర్వహించి వివరాలను అడిగి తెలుసుకున్నారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ కు నెల్లూరు కలెక్టరేట్ లోని జిల్లా కలెక్టర్ ఛాంబర్ నుండి కలెక్టర్ యం.హరి నారాయణన్ పాల్గొని, జిల్లాలో చేపడుతున్న ఓటర్ల జాబితాల ప్రత్యేక సంక్షిప్త సవరణ కార్యక్రమ వివరాలను రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారికి వివరించడం జరిగింది. ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు జిల్లాలో జనవరి 6, 2022 తేదీ నుంచి వచ్చిన డెత్, షిఫ్టింగ్ కేసులు అన్ని రీవెరిఫికేషన్ చేసి, నిర్దేశిత గడువులోపు రీ వెరిఫికేషన్ ప్రక్రియను పూర్తి చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్, రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారికి వివరించారు. రీ వెరిఫికేషన్ ప్రక్రియలో ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను ఖచ్చితంగా పాటిస్తూ, తొలగింపులు కరెక్ట్ గా జరిగాయా లేదా అనేది ఇంటింటి పరిశీలన పటిష్టంగా చేపడుతున్నట్లు జిల్లా కలెక్టర్, రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారికి తెలిపారు. కలెక్టరేట్ లోని ఎస్.ఆర్. శంకరన్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జాయింట్ కలెక్టర్ కూర్మనాథ్, జిల్లా రెవెన్యూ అధికారివెంకటనారాయణమ్మ, తదితరులు పాల్గొన్నారు.

17వ వార్డులో ఎమ్మెల్యే పర్యటన

విశాలాంధ్ర - కావలి : "గడప గడపకు మన ప్రభుత్వం" కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని 17వ వార్డులో మంగళవారం కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి పర్యటించారు. స్థానిక వార్డు ప్రజలు, నేతలు ఆయనకు గజమాలతో, పూల బొకేలతో, సాలువాలతో సత్కరించి ఘన స్వాగతం పలికారు. స్థానిక ప్రజల సమస్యలను ఆయన అడిగి తెలుసుకున్నారు. సమస్యలను వీలైనంత త్వరగా పరిష్కరిస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఈ 4 సంవత్సరాలలో ప్రజలకు అందించిన సంక్షేమ పథకాల గురించి ఇంటి ఇంటికి తిరిగి ఎమ్మెల్యే ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు కేతిరెడ్డి శివకుమార్ రెడ్డి, కుందుర్తి కామయ్య, కనపర్తి రాజశేఖర్, షాహుల్ హమీద్, తదితరులు పాల్గొన్నారు.

అధికారంలోకి రాగానే జగన్ జైలుకు వెళ్లడం ఖాయం

- టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి

విశాలాంధ్రబ్యూరో - నెల్లూరు: నేను చెబుతున్న గుర్తు పెట్టుకోండి. టిడిపి అధికారంలోకి రాగానే. చంద్రబాబు ముఖ్యమంత్రి అవ్వగానే జగన్‌జైలుకి వెళ్లి చిప్ప కూడు తినడం ఖాయమని టిడిపిరాష్ట్రప్ర ధానకార్యదర్శికోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి హెచ్చరించారు.. టిడిపి అధికారంలోకి రాకూడదని వైసీపీ నేతలు కోరుకోవాలని.వస్తే మాత్రం అందరి లెక్కలు సరి చేస్తామని కోటంరెడ్డి అన్నారు. నెల్లూరులోని పార్టీ ఆఫీ స్‌లో ఆయన మంగళవారంమీడియాతో మాట్లాడుతూ చంద్రబాబు రిమాండ్ నేపథ్యంలో ఇచ్చిన బంద్ విజయవంతం అయిందన్నారు.. అడ్డుకునేందుకు పోలీసులు ప్రయత్నం చేసినావారి కళ్ళు గప్పి నిరసనలు తెలిపామన్నారు. మమల్ని అడ్డుకునే దమ్ము, ధైర్యం ప్రభుత్వానికి లేదని కోట ంరెడ్డి విమర్శి ంచారు. బంద్‌ని విజయవంతం చేసినప్రతికార్యకర్తకు కోటంరెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. తనను, తన కుటుం బాన్ని చంపేస్తామని రాజకీయ సైకొలో ఫోన్ చేసి బెదిరిస్తూ ఉన్నారని కోటంరెడ్డి అన్నారు.పదే పదే మూడు నంబర్ల నుంచి కాల్స్ వచ్చాయని.. తనను దుర్భాశలాడరని ఆయన అన్నారు. అలాంటి సైకో లకు, వారి చేత ఫోన్ చేయించే పిల్లబచ్చా గాల్లకి భయపడే ప్రసక్తే లేదని ఆయన స్పష్టంచేశారు దమ్ము ంటే గాంధీ బొమ్మ సెంటర్ కిరావాలని కోటంరెడ్డి మీసం మెలేసి సవాల్ విసిరారు తన కుటుం బంలో ఉండే మహిళలను కూడా నోటికొచ్చినట్లు బూతులు తిట్టడానికి అవేదన వ్యక్తం చేశారు. ఆ ఫోన్ నంబర్ని మీడియాకు చూపిస్తూ పోలీసులకు దముంటే వాడ్ని అరెస్ట్ చేయాలన్నారు. స్కిల్ డెవల ప్మెంట్ కార్పొరేషన్లో అవినీతి జరిగిందనిదొంగ డాక్యుమెంట్స్ సృష్టించుకుని.. చంద్రబాబును అక్రమంగా అరెస్ట్ చేశా రని ఆయన ఆరోపించారు.. జగన్16 నెలలు జైలులో చిప్పకూడు తిన్నాడని .చంద్రబాబును కూడా జైల్లో పెట్టించాలనేఅక్రమఅరెస్టు పాల్పడి..రిమాండ్‌కి పంపారని మండిపడ్డారు.. పార్టీ క్యాడర్ అంతా కొన్ని నెలలు ఓపిక పడితేవడ్డీతో సహాతిరిగిచెల్లిద్దామని కోటంరెడ్డిఅన్నారు. ఈ సమా వేశంలో మాజీ కార్పొరేటర్ ఉచ్చి భువనేశ్వర ప్రసాద్, కప్పిరాశ్రీ నివాసులు పుట్ట అజయ్ రెడ్డీకు వరపు బాలా జీ,పెంచిల్‌చౌదరి అంచురు శ్రీనివాసులునాయు దుమొయుదిన్ ,తదితరులుపాల్గొన్నారు.

జగనన్న అరోగ్య శిక్షణా కార్యక్రమం: డాక్టర్ సూర్యదర్మేంద్ర

విశాలాంధ్ర - రాపూరు : రాపూరు మండల పరిషత్ సమావేశ కా ర్యాలయంలో వేపినాపి ప్రభు త్వం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి సూర్యదర్మేంద్ర అద్వార్యాన మంగళవారం జరిగిన జగనన్న అరోగ్య సురక్ష శిక్షణ కార్యక్రమములో ముఖ్య అతిధిగా పాల్గోన్న మండల అభివృద్ధి అధికారి అప్పాజీ పాల్గోన్న కార్యక్రమములో ఈనెల 30 వ తేది నుండి అక్టోబర్ 30 వ తేది వరకు జరుగు జగనన్న సురక్ష కార్యక్రమమునకు మండలములోని అరోగ్య సింబందికి, సచివాలయ సిబ్బందికి శిక్షణ కార్యక్రమము నిర్వహించి విధి విధానాల,ఎవరెవరు ఏయే బాధ్యతలు తెలియజేసి శిక్షణ ఇవ్వడం జరిగిందని వైద్య అధి కారి డాక్టర్ సూర్యదర్మేంద్ర తెలియ జెసారు.ఈసందర్భంగా అయిన మాట్లాడుతు.వెపినాపి వైద్యసి బ్బంది ,ఏఎన్ఎంలు,అరోగ్య సిబ్బంది, ఐసిడిఎస్ అంగ న్వాడి కార్యకర్తలతో,జిల్లా వైద్య సిబ్బందికూడా పాల్గొన్ని నిర్వ హించడం జరుగునని,ఈనెల 30 తేది ప్రారంభం మై జగనన్న అరోగ్యసురక్ష కు ఈనెల 15 వతేది నుండి సర్వే నిర్వహిం చడం వారం రోజులు ఆరోగ్య పరీక్షలు,వారం తర్వాత ఇంటి వద్దకె వైద్యం అవస రం మైతే గూడూరు,జిల్లా వైద్యశాలలకు పంపడం జరుగుతుందని.30 వతెది నుండి ఒక్కొక్క సచివా లయం మెడికల్ క్యాంప్ నిర్వ హించడం జరుగుతుందని ఆరో గ్యశ్రీ సంబంధించి,అరోగ్య శ్రీ సేవలు పూర్తిగా అందరికి అందెలా చూస్తామని తెలియజేసారు ఈ శిక్షణా కార్యక్రమంలో వేపి నాపి వైద్యాధి కారిణి డాక్టర్ ప్రమీలా రాజకూమరి,డాక్టర్ సు దర్శన్,డాక్టర్ అంజలి,ఎంఈఓ శ్రీనివాసులు, ఎంఈఓ 2జిలాని ఐసిడిఎస్ ప్రాజెక్టు అధికారిణి సునంద,ఎంపిహెచ్ ఎస్ లింగ మూర్తి,ఎంపిహెచ్ ఓ అబ్దుల్ సలామ్,సిహెచ్‌ఓ నజీమున్ని సా,పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసులు,ఎఎన్‌ఎంహెచ్‌లు ఎంఎల్ హెచ్ పిఎస్ లు,మహి ళా పోలీసులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఆక్రమణులకు గురైన డ్రైనెజ్ కాలువ - ఇంట్లోకి నీళ్ళు భయ బ్రంతులలో నివాసస్తులు

విశాలాంధ్ర - రాపూరు: రాపూరు పట్టణంలోని కొత్తపేట తొమ్మల దొడ్డి కాలని దుస్థితి పై ఆదికా రులకు రాజకీయ నాయకులకు తెలియజేసిన ఎవరికిచీమకుట్టి నట్లు కూడా లేదని వర్షం పిండి తె భయాందోళన తో బతుకు జీవితం గడుపుతున్న తొమ్మల దొడ్డి కాలని వాసుల బాధలను రాపూరు మండల ఆర్ష్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ పఠాన్ నూరేనభి జగనన్నకు చెబుదాం స్పందనలో అర్జీలు ఇవ్వడం జరుగుతుంది కానీ ఎటువంటి స్పందనలెదని కాని సోమవారం మరల స్పందనలో అర్జీ ఇవ్వ డం జరిగిం దని పఠాన్ తెలియ జెసారు.ఈ సందర్భంగా ఆయన తెలియజెసుతూ కొత్త పేట, సత్తెమ్మ గుంట, ఫ్రెండ్స్ మెస్ వీధి, రైస్ మిల్ వీధి, కొలిమి వీధి మొదలగు 32 వీధుల వర్షపు నీరు కేవలం ఒక్క తు మ్మల దొడ్డి డ్రైనేజీ కాలువ నుం చే వర్షపు నీరు వెళ్లుతు ఉన్నా యని. ఈ తుమ్మల దొడ్డి కాలువ ఆక్రమణకు గురి కావడంతో తుమ్మ లదొడ్డి వీధిలోగల స్థిర నివాసులు 200 ఇళ్ళు (100 హిందూ కుటుంబాలు,100 ముస్లిం కుటుంబాలు)ఎక్కడ వర్షా కాలంలో వర్షపునీరు తమ తమఇళ్లలోనికి ఎక్కడవస్తాయో అని భయ భ్రంతులకు గురి అవుతున్నారని. కాబట్టి తుమ్మల దొడ్డి కాలువను ఆక్రమించి కట్టిన ఇళ్లకు వెనుక నుంచి దారి ఉన్నా కూడా కావాలని వాకిళ్ల కాలువ పైనే కట్టుకోవడం ఆశ్చర్య కర విషయమని, అలాంటప్పు దు 32 వీధుల వర్షపు నీరు ఒక్క తుమ్మల దొడ్డి కాలువ నుంచే వర్షపు నీరు వెళ్లడం ఇం జనీ రింగ్ ఇరిగేషన్ చట్టం ఒప్పు కోదుపైగా గతంలో రెండు ఎద్దుల బండ్లు వెళ్లేవె డల్పుఉండేతుమ్మ ల దొడ్డి కాలువ ఆక్రమణకు గురి కావడం. కాబట్టి ఆక్రమణకు గురిఐన తుమ్మలదొడ్డి కాలువపైన ఎంక్వయిరీ నిర్వ హించి ఆక్రమణలు నిజమే అని తేలితే ఆక్రమణ కట్టడాలను తొలగించి 32 వీధుల వర్ష పు నీరు వెళ్లే తు మ్మల దొడ్డి కాలు వను వెడల్పుగా కట్టి తుమ్మల దొడ్డి వీధిలో గల స్థిర నివాస ఇళ్ళు ఐన 200 ఇళ్ల కుటుంబాలలో వర్షా కాలంలో వర్షపు నీరు రాకుండా 200 ఇళ్లను కాపాడాలి స్పందనలో అర్జీ ఇవ్వడం జరిగిందని అర్ష్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రెసిడెం ట్ పఠాన్.నూరేనబి తెలియజసారు.

ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర నిర్మాణ మహాసభలను జయప్రదం

---- రాష్ట్ర సహాయ కార్యదర్శి షేక్ మస్తాన్ షరీఫ్ ----

విశాలాంధ్ర బ్యూరో - నెల్లూరు : అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర నిర్మాణమహాసభలను నెల్లూరునగరంలో సెప్టెంబర్ 15,16 తేదీలలో నిర్వహిస్తున్నారని ,వాటిని జయప్రదం చేయాలని కోరుతూ ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యాలయంలో మంగళ వారం జరిగినవిలేకరుల సమావేశంలో ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి షేక్ మస్తాన్ షరీఫ్ మాట్లా డుతూ రాష్ట్రంలో విద్యార్థులుఎదుర్కొంటున్న సమస్యలు పరిష్క రించాలని కోరుతూ ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో అనేకపోరాటాలునిర్వహించిందని,అందులో భాగంగానే దేశంలో నూతన జాతీయ విద్యావిధానం రద్దు కోసం, పాఠశాలల హేతిబద్దీకరణకు వ్యతిరేకంగా అనేక పోరా టాలు నిర్వహించామని, ఉన్నత విద్యకు శాపంగా మారిన జీఓ 77ను రద్దు చేయాలని,జీఓ వలన పీజీ చదివే విద్యార్థులు ప్రైవేట్ కళాశాలల్లో చదివితే ఫీజులను ప్రభుత్వం ఇవ్వదని, కేవలం యూనివర్సిటీలో చదివే విద్యార్థులకు మాత్రమే ఫీజులను ప్రభుత్వం చెల్లిస్తుందని ఇది విద్యార్థులకు నష్టం జరుగుతుందని అన్నారు. అదేవిధంగా జూనియర్ కళాశాల విద్యార్థులకు ఉచితంగా ఇవ్వాల్సిన పాఠ్యపుస్తకాలు, మధ్యాహ్నం భోజనం దూరం చేసి విద్యార్థులకు అన్యాయం చేస్తున్నారన్నారు. విద్యార్థులకు ఇవ్వాల్సిన అమ్మఒడి, విద్యాదీవెన, వసతిదీవెన నిధులను పూర్తిగా చెల్లించకుండా రకరకాల కొర్రీలు పెట్టి విద్యార్థులకు అరకొరగా చెల్లింపులు చేస్తున్నారు. చివరకు ప్రభుత్వ వైద్య కళాశాలల్లో ఉచితంగా అందించాల్సిన వైద్య విద్యను పూర్తిగా ప్రైవేట్ పరం చేసిరిజర్వేషన్లకుతూట్లుపొడుస్తున్నారని దాని వలన పేద విద్యార్థులు వైద్య విద్యనభ్యసించే వారు తీవ్రంగా నష్టపోతారని, 100%ఉచితంగా వైద్య విద్యలో సీట్లను ఇవ్వాలని,కావున వెంటనే 107108 జీవోలను రద్దుచేయాలని డిమాండ్చేస్తున్నాము. వీటన్నింటినీ చర్చించేందుకు రాష్ట్రంలోని 26 జిల్లాల నుంచి విద్యార్థి ప్రతినిధులు హాజరవుతున్నారని, ప్రొఫెసర్లు, మేధావులు, విద్యావేత్తలు హాజరవుతాన్నారని, కావున ఈ మహాసభలకు విద్యార్థులు అధికసంఖ్యలో పాల్గొనివిజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు పవన్ కిషోర్ నగర అధ్యక్షులు శివవర్మ, ఆకాష్,మౌళి, ప్రతాప్, సాయి, ప్రేమ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరికి చేరువలో న్యాయం

విశాలాంధ్ర - బుచ్చిరెడ్డిపాలెం: ప్రతి ఒక్కరికి చేరువలు న్యాయం జరుగుతుందని జిల్లా జడ్జి కే వాణి తెలిపారు మండలంలోని సాల్మనుపురం గ్రామంలో న్యాయ విజ్ఞాన సదస్సు జరిగింది ఈ సదస్సు ప్రత్యేక అధికారిగా పాల్గొని మాట్లాడారు అందరి చేరువలో న్యాయం అనే కార్యక్రమం వివరించారు జాతీయ మానవ హక్కుల సంఘం చైర్మన్ మారం రెడ్డి సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో న్యాయ విజ్ఞాన సదస్సు ఏర్పాటు చేయడం అభినందనీయమని తెలిపారు లీగల్ అథారిటీ 1887 ప్రకారం న్యాయం కోసం స్తోమత లేని వారు ఈ యాక్ట్ ప్రకారం కోర్టు ద్వారానే ఉచితంగా న్యాయం జరిగేలా చూస్తామని తెలిపారు అలాగే పిల్లలకు మహిళలకు ఎస్సీ ఎస్టీలకు అతివృష్టి అనావృష్టి మహిళలకు అందరికీ ఉచిత న్యాయం పొందేందుకు అర్జీ రూపంలో మాకు తెలియజేయాలన్నారు.బుచ్చిరెడ్డిపాళెంమండలం, సాలుమాను పురం గ్రామం లో ప్రపంచ మానవ హక్కుల సంఘం న్యాయ విజ్ఞాన సదస్సును జిల్లా న్యాయ సేవాధికారి సంస్థ అవాగాహన సదస్సు ని నిర్వ హించడం జరిగింది.ఈ కార్యక్రమం నకు జిల్లా లోక్‌అదాలత్ సెక్రటరీ సీనియర్ సివిల్ జడ్జి కె.వాణి , జిల్లా ఎస్టీ, ఎస్సీ కోర్ట్ పిపికె. జగదీశ్ , ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ రాజశేఖర్, డిప్యూటీ తహసీ ల్దార్ విజయ్ కుమార్, ఎంపీడీఓ పెంచల శ్యామ్, ఎంపీటీసీ చేవూరు వినయ్ కుమార్, విశ్వనా ధ్యవసాయ సలహా మండలి చైర్మన్ ఎం.జయరామిరెడ్డి ,స్కూల్ కమిటీ సభ్యులు శ్రీనివాస్ యాదవ్ ,పంచాయతీ వార్డు సభ్యులు అంకిరెడ్డి , పద్మమ్మ, పార్ధసారధి మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.అనంతరం పెనుబల్లి ఉన్నత పాఠశాల లో చదివిన 10వ తరగతి విద్యార్థిని అయినా వై ష్ణవి కి 515 మార్కులు సాధించి స్కూల్ కి మంచి పేరు తెచ్చినందుకు జడ్జి చేతులు మీదుగా ఘనంగా సన్మానించడం జరిగింది.

ప్రజారోగ్యం పట్ల ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ

విశాలాంధ్ర - అనుమసముద్రంపేట: ప్రజారాజ్యం పట్ల ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపుతూ ఆరోగ్య సురక్ష పథకాన్ని ప్రవేశపెట్టిందని ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని ఎంపీడీవో ఏం భాస్కర్ తెలిపారు. ఏయస్‌పేట ఎంపీడీవో ఆఫీస్ సమావేశ మందిరంలో జగనన్న ఆరోగ్య సురక్ష సమావేశం నిర్వ హించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ ప్రజలు ఆరోగ్య పట్ల తగు జాగ్రత్తలు పాటించాలని తెలిపారు. ప్రజలు జాగ్రత్తలు తీసుకునేలా వైద్యారోగ్య శాఖ వైద్యాధి కారులు సిబ్బంది అవగాహన కల్పిం చాలని కోరారు. వైసిపి ప్రభుత్వం గర్భిణీ స్త్రీలకు అందిస్తు న్నటువంటి పౌష్టిక ఆహారం అందరికీ సకాలంలో అందేటట్లు చూడాలని అంగన్వాడీలను కోరారు. పసిపిల్లలకు టీకాలు సరైన టైంలో వేయాలని ఆదేశి ంచారు. ప్రజలు ప్రతి ఒక్కరు ఆరోగ్యశ్రీ యాప్‌ను డౌన్లోడ్ చేసుకోవాలని వాలంటీర్లు ప్రజలకు అవగా హన కల్పించాలని కోరారు. ఏఎస్‌పేట మండలంలోని ప్రతి గ్రామంలో మెడికల్ క్యాంప్స్ నిర్వహించాలని కోరారు. డాక్టర్ జ్యోతిరాణి ,డాక్టర్ సురేష్, డాక్టర్ పి. మంజులమ్మ, ఎంఎల్ హెచ్పిలు, ఏఎన్ఎంలు, పంచాయతీ సెక్రెటరీలు, హెల్త్ అసిస్టెంట్లు, మహిళ పోలీస్‌లు ,అంగన్వాడి సూపర్వైజర్‌లు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీతకు సన్మానం

విశాలాంధ్ర- నెల్లూరు టౌన్: కొండాయపాళెంలోని నగర పాలక ప్రాథమికపాఠశాల ప్రధానోపాధ్యా యు డుయం భాస్కర్ రావును విజయవాడ లోని పాఠశాల విద్యాశాఖ కమిషనర్ యస్ సురేష్ కుమార్ ఆంధ్ర ప్రదేశ్ సమగ్ర శిక్ష కార్యాలయంలో ఘనంగా సత్కరించారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ చాలా సంతోషంగా ఉందనిచెప్పారు. మీమీదమరింత బాధ్యత పెరిగింద నిఇంకాబాగాపని చేయాలనిఅన్నారు

రాజకీయ కక్షసాధింపు చర్యలు తప్పు

విశాలాంధ్ర బ్యూరో - నెల్లూరు : రాజకీయకక్షసాధింపుచర్యలుతప్పు. అంటూ జనసేన పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్ వారి కార్యాలయంలోమంగళవారం మీడియాసమావేశం నిర్వహించారు. ఈసందర్భంగాఆయనమాట్లాడుతూ....వైసీపీ నాయకులకిభయంపట్టుకుంది వాళ్ళ నాయకుడు జగన్ గురించి మాట్లాడుతారో లేదో కానీ పవన్ కళ్యాణ్ గురించి మాత్రం మాట్లాడటం తప్పనిసరి అవుతుంది. చట్టం అందరికీ సమానం అలా కాకుండా అది బలహీనులకుబలంగాను, బలవంతులకు బలహీనంగాను ఉండడం తప్పు. తప్పుచేసింది నేనైనా చట్టప్రకారం చర్యలు ఉండాలన్నది నా ఉద్దేశ్యం అని కళ్యాణ్ అంటు ంటారు. శతవిధాల ప్రయత్నించి పవన్ కళ్యాణ్ని ఆపలేకపోయారు. నిజాయితీ అట్లానే ఉంటది. ప్రతిపక్ష నాయకుడు ఒక పార్టీ అధ్యక్షుడు, మాజీ సీఎం అయిన ఒక 70 ఏళ్ల పైబడిన చంద్రబాబు నాయుడి అరెస్టు అయితే పైసాచిక ఆనందం పొందుతూ బాణసంచా కాలుస్తున్నారు వైసిపి నాయకులు. ఈ రోజున పార్టీలకు అతీతంగా ఒక ఎక్స్ సీఎంని మీరు అరెస్ట్ చేసే విధానాన్ని ఖండిస్తూ ఆయన నిలబడిన తీరు ప్రజల గుండెల్లో తార స్థాయికి వెళ్ళింది ఆయన తీసుకున్న నిర్ణయాన్ని బహిర్గతంగా ప్రకటించి ప్రజల గుండెల్లో ఒక ఉన్నత స్థాయిని చేరుకున్నారు. ఆ స్థాయిని అందుకోవడందాని గురించి మాట్లాడడం వైసిపి నాయకులు ఎవరి వల్ల కాదు. వైసిపి నాయకులు మాట్లాడుతూ చట్టం విచారణ జరిపిన తర్వాతే శిక్షలు పడ్డాయి, ఇది సమంజసమే అంటారు. ఈ రోజును చూసుకుంటే వైసీపీ నాయకులు చేస్తున్న దురాగతాలు దోపిడీ గురించి ఆలోచిస్తే వీరందరినీ చట్టపరంగా ఏ విధమైన చర్యలు తీసుకోవాలో కూడా ఊహకందని విషయం. ఒక పక్క ఇసుక గ్రావెల్, గ్రావెల్ పేదలకు ఇళ్ల స్థలాలు కొనుగోలు పేరిట అక్రమ సంపాదన, భూకబ్జా ఇవన్నీ ఆలోచించకుండా మాట్లాడుతున్నారని పిస్తుంది. అసలు నిజంగా చట్టాలు పనిచేసినట్లైతే జగన్ గారు జైల్లో ఉండాలని అనుకుంటున్నారు ప్రజలు. వైసీపీ సర్కారు తమకో చట్టం ప్రజాప్రతినిధులకు ప్రజలకు ఒక చట్టం అనే చందాన వ్యవహరిస్తుంది. రాష్ట్రంలో 144 సెక్షన్ ను పెట్టి ఎవరిని నలుగురు కంటే ఎక్కువ గుమి కూడకుండా చేసి ప్రతిపక్షాలని ఇల్లవద్దే కట్టడి చేసి ఎవరిని బయటికి రాకూడదని నోటీసులు జారీ చేసి. వైసిపీ వేడుకలు చేరికలు, సంబరాలు చేసుకుంటున్నారు మన జిల్లాలో చూసినట్లయితే ఒకపక్క సర్వేపల్లి నియోజకవర్గంలో. మంత్రిగా ఉన్న కాకాని చేరికలు పేరిట భారీ ర్యాలీ నిర్వహించారు. 144 సెక్షన్ అమల్లో ఉండగా మరో వక్క కోవూరు నియోజకవర్గంలో ప్రసన్నకుమార్ రెడ్డి అతను ఇష్టం వచ్చినట్లు బహిరంగ సభలు అక్కడ కూడా చేరికలు చేసుకుంటున్నాడు ఇవన్నీసామాన్య మానవుడు ఆలోచించి నట్లయితే వీరికోచట్టం మాకోచట్టం వర్తిం పజేసేటట్లువైసిపి నాయకులు ప్రవర్తిస్తున్నారు అని చెప్పి క్లియర్ గా అర్థమవుతుంది. ప్రజలు మీ పాలనలను గమనిస్తూనే ఉన్నారు ఎవరైనా ఎక్కడైతే ఎక్కడైనా ప్రశ్నిస్తే వారికి సంక్షేమ పథకాలు నిలిపి యడం, వాలంటీర్ ఉద్యోగాలనుంచి తీసేయడం అన్నిచూస్తూనే ఉన్నారు. వీటన్నిటికీ సరైన గుణపాఠం చెప్పేరోజు సరిగ్గా 6 నెలల్లో ఉంది. ప్రజలందరూ కూడా వీరి వికృత శేష్టలను గమనించి జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వాన్ని సాగనంపేందుకు సిద్ధంగా ఉన్నారు అని అన్నారు. ఈ సమావేశంలో సుధీర్ బద్దెపూడి, సుధా మాధవ్, భవాని, కృష్ణవేణి, హైమావతి,రేవతి, శీను,చిన్నరాజా,షాజహాన్, ప్రశాంత్ గౌడ్, మౌనిష్, హేమచంద్ర యాదవ్, వర్షన్ పాల్గొన్నారు.

ఘనంగా శ్రీ కోదండ రామస్వామి ఊరేగింపు

విశాలాంధ్ర - కావలి: పట్టణంలోని ముసునూరు కొత్తూరు బలిజపాలెంలో వేంచేసి ఉన్న శ్రీ కోదండ రామస్వామి దేవస్థానం నందు కుంభాభిషేకంలో భాగంగా స్వామివారి ఊరేగింపు కార్యక్రమం ఘనంగా జరిగింది. కీలుగుర్రాలు, బుట్ట బొమ్మలు, బాజా భజంత్రీల మధ్య అశేష భక్తజనుల కోలాహల మధ్య ఈ కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది. ఇంటూరు రమణయ్య ఆధ్వర్యంలో ఆంజనేయుల స్వామి గుడి పూజారి వేదగిరి సూర్యనారాయణ చార్యుల పర్యవేక్షణలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు ఇంటూరి శ్రీహరి, పొన్నాడి నాగరాజ, కరెంట్ రాజా, రెడ్డి శ్రీనివాసులు, ఆలా శ్రీనాథ్, మురళీకృష్ణ, ప్రసాద్, చిన్ను, నవీన్, శ్యామ్ కుమార్, సిద్దు, మధు వంశి, తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని ముందుండి నడిపించారు.

విస్తృత స్థాయి సమావేశంలో మాలేపాటి

విశాలాంధ్ర - కావలి: జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మంగళవారం సాయంత్రం జరిగిన జిల్లా విస్తృత స్థాయి సమావేశంలో కావలి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మాలేపాటి సుబ్బా నాయుడు పాల్గొన్నారు. ఈ సమా వేశంలో మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి తోడు గా మేమంతా ఉన్నామంటూ, అవసరమైతే ఎంతటి త్యాగానికైనా సిద్ధమంటూ ప్రతిజ్ఞ పూనారు. బుధవారం నుండి చేపట్ట బోయే కార్యాచరణపై తగు సూచనలు సలహాలు అందించారు. ఈ సమావేశంలో జిల్లాలోని తెలుగు దేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జులు, మాజీ శాసనసభ్యులు, మాజీ జడ్పీ చైర్మన్లు, నియోజకవర్గ పరిశీలకులు, జాతీయ, రాష్ట్ర పార్టీ కార్యవర్గ సభ్యులు, జిల్లా కార్యవర్గం, అనుబంధ విభాగాల రాష్ట్ర, జిల్లా అధ్యక్షులు, మండల పార్టీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు, క్లస్టర్ ఇన్చార్జిలు, యూనిట్ ఇన్చార్జిలు, మాజీ ఎంపీటీసీలు, మాజీ జడ్పీటీసీలు, ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

14న దగదర్తిలో జగనన్నకు చెబుదాం

విశాలాంధ్ర బ్యూరో - నెల్లూరు : నియోజకవర్గంలోని దగదర్తి లో ఈనెల 13వ తేదీన(బుధవారం)జరగవలసిన జగనన్నకు చెబుదాం(స్పందన) కార్యక్రమం అనివార్య కారణాల వలన ఈనెల 14వ తేదీకి (గురువారం) వాయిదా పడిందని జిల్లా పరిషత్ సీఈవో, నోడల్ ఆఫీసర్ జేకేసి బి .చిరంజీవి ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలోని ప్రజలు దీనిని గమనించి గురువారం ఉదయం 10 గంటల నుండి మండల పరిషత్ కార్యాలయంలో అర్జీలు జిల్లా కలెక్టర్ కు నేరుగా అందజేయవచ్చని ఆ ప్రకటనలో తెలిపారు. జిల్లా స్థాయి అధికారులు, దగదర్తి మండల అధికారులు సకాలంలో మండల పరిషత్ కార్యాలయానికి చేరుకుని అందుబాటులో ఉండాలని సీఈఓ ఆ ప్రకటనలో తెలిపారు.

22వ వార్డులో నూతన పెన్షన్లు పంపిణీ

విశాలాంధ్ర - కావలి: పట్టణంలోని 22వ వార్డులో డాక్టర్ వైఎస్సార్ నూతన పెన్షన్ల పంపిణీ కార్యక్రమాన్ని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి, 22వ వార్డ్ ఇంచార్జ్ గంధం ప్రసన్న ఆంజనేయులు స్థానిక సచివాలయం వద్ద మంగళవారం నూతన పింఛన్లను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ స్థానిక శాసనసభ్యులు రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి సహకారంతో 22వ వార్డులో నూతన ంగా 30 మందికి వివిధ రకాల పెన్షన్లను పంపిణీ చేయడం నా అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు. వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం పార్టీలకతీతంగా ప్రతి పేదవారికి సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలతో ముందు కొనసాగుతుందన్నారు. 22వ వార్డులో ప్రతి గడపకు సంక్షేమ ఫలాలు అందుతుందని, శాసనస భ్యులు రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి సహకారంతో ప్రతి పేదవాడిని ఆదుకోవాలనే సంకల్పంతో పార్టీ ముందుకు సాగుతుందన్నారు. అర్హులైన ప్రతి పేదవారికి సంక్షేమ ఫలాలు అందించడంలో సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు ముందుండాలని, సమన్వయంతో పనిచేసి పార్టీకి మంచి పేరు తేవాలని, అలాగే కావలి శాసనసభ్యులుగా మూడోసారి ముచ్చటగా రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డిని గెలిపించు కోవాలనే సంకల్పంతో ముందుకు సాగుదాం అన్నారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది బి సురేష్, మల్లికా ర్జున, వార్డు వాలంటీర్లు హైమావతి, రామ్‌దుర్గ, సుభాని, లబ్దిదారులు, తదితరులు పాల్గొన్నారు.

షైన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో దివ్యాంగుల మధ్య పుట్టినరోజు జరుపుకున్న మెహబూబ్ అలీ

విశాలాంధ్ర కందుకూరు రూరల్ : కందుకూరు షైన్ ఫౌండేషన్ ఆధ్వ ర్యంలో కందుకూరు పట్టణానికి చెందిన మెహబూబ్ అలీ పుట్టినరోజు వేడుకను కందుకూరులో కొవ్వూరు రోడ్డులోని దివ్యాంగుల సేవా కేంద్రంలో ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా మహబూబ్ అలీ మాట్లాడుతూ నా పుట్టినరోజు వేడుకను గతంలో కూడా ఈ దివ్యాంగ సేవా కేంద్రంలో జరుపుకున్నాను అన్నారు. ఈ పుట్టిన రోజు కూడా దివాంగుల మధ్య జరుపుకోవడం చాలా సంతోషంగా ఉంది అన్నారు, భవిష్యత్తులో దివ్యాంగులకు నా సేవలను అందిస్తానని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను అని అన్నారు ఈ కార్యక్రమంలో షైన్ ఫౌండేషన్ ప్రెసిడెంట్ రహీం ,సభ్యులు కరిముల్లా నయాంభాష, అబ్దుల్ నబి, శివకృష్ణ, మరియు దివ్యాంగ సేవా కేంద్ర సిబ్బంది పాల్గొన్నారు.

గోనుపల్లిలోని ప్రాధమిక పాఠశాల ఉత్తమ ఉపాధ్యాయురాలుకి సన్మానం

విశాలాంధ్ర -రాపూరు: రాపూరు మండలంలోని గోనుపల్లి గ్రామంలోని అరుంధతియ వాడ లోని ప్రాథమిక పాఠశాలలో ప్రదానోపాధ్యాయురాలు టి.వాసంతి రాపూరు మండల ఉత్తమ ఉపాధ్యాయురాలుగా ఎన్నిక కావడంతో మంగళ వా రం గోనుపల్లి స్థానికులు వైఎ స్ఆర్ సిపి సీనియర్ నాయకు లు గోనుపల్లి పంచాయతీ మా జీ సర్పంచ్ నెల్లూరు శివకుమా ర్ రెడ్డి హెచ్ ఎం వాసంతిని శా లువా కప్పి ఘనంగా సత్కరిం చారు. ఈ కార్యక్రమములో పిల్లలతల్లి దండ్రులు,గ్రామ పెద్దలు పాల్గోన్నారు.

యూత్ క్లబ్ ఆధ్వర్యంలో నా భూమి-నా దేశం కార్యక్రమం

విశాలాంధ్ర - రాపూరు : రాపూరు యూత్ కబ్స్ ఆధ్వర్యములో చెర్లోపల్లి గ్రామము నాభూమి- నాదేశం కార్యక్రమంలో బాగం మంగళవారం నేహ్రూ యువ కేంద్రం వాలెంటర్స్‌తో రాపూరు మండలం లోని చెర్లోపల్లి గ్రామములోని ప్రతి ఇంటికి వెళ్లి మట్టిన్ని స్వీకరించడంజరిగింది స్వాతంత్య ఉద్యోమములో పాల్గొన నాయకులు కార్గీల్ యుద్ధ వీరుల స్మారకం కోసం దేశవ్యాప్తంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తూన్నారని రాపూరు మండలయూత్ క్లబ్ అధ్యక్షులు శివకుమార్, తెలిరజెసారు. ఈ కార్యక్రమములో నేహ్రూ యువకేంద్ర వాలంటర్లు శ్రీవిష్ణుమోగి, ఉమాదేవి గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

తాత హెూటల్ జంక్షన్ నుంచి ఐక్యత విజయ పథం యాత్ర

విశాలాంధ్ర -లింగసముద్రం : మాజీ ఐఏఎస్ రాష్ట్రఅధికారి జీఎస్ఆర్ కె.ఆర్.విజయ్‌కుమార్ చేపట్టిన ఐక్యతా విజయ పథం యాత్ర 13.బుధవారం ఉదయం 9 గంటలకు తాత హెూటల్ జంక్షన్ వద్ద నుంచి ప్రారంభం అవుతుందని, ప్రకాశం జిల్లా పూర్వ కలెక్టర్ గా పని చేసి పేద ప్రజల కోసం వారి చట్టబద్ధమైన హక్కుల కోసం యాత్ర చేపట్టారని యాత్ర సమన్వయ కర్తగోపి , ఎక్స్ యంపిపి బలకోటయ్య తెలి పారు. 13న తాత హెూటల్ , పెంట్రాల, లింగ సముద్రం , ఎస్సీ కాలనీలో, ఎస్టీ కాలనీ, లింగ సముద్రం సెంటర్, వెంగలపురం, అమ్మపాలెం మీదగా వలేటివారిపాలెంకు యాత్ర చేరుకుంటుందని అని తెలిపారు. వలేటివారిపాలెం మండల కేంద్రములో ప్రజలను ఉద్దేశించి అయన ప్రసంగిస్తారని , ఈ యాత్రలో పెద్ద సంఖ్యలో ప్రజలు, ప్రజా సంఘాలు, మహిళలు పాల్గొని విజయవంతం కోరారు.. ప్రకాశం జిల్లా కలెక్టర్‌గా పని చేసిన సమయంలో పేద ప్రజల కోసం ఎన్నో రకాల కార్యక్రమాలు చేపట్టారని, ప్రజా వాణి, అక్షర విజయం, పారిశుధ్యం లాంటి కార్యక్రమాలు విజయవంతంగా చేపట్టారని తెలిపారు. ఈ నెల 8 ఉమ్మడి ప్రకాశం జిల్లాలో ప్రవేశించే సమయంలో ప్రజలు పెద్ద ఎత్తున ఆత్మీయ స్వాగతం పలికారు అని, ఇదే స్ఫూర్తితో లింగసముద్రం ,వలేటివారిపాలెం మండల ప్రజలు విజయ వంతం చేయాలని కోరారు.

ప్రభుత్వంపై బురద చల్లేందుకు

అవాస్తవాలను మాట్లాడుతున్నారు

---- మంత్రి కాకాని ----

విశాలాంధ్రబ్యూరో - నెల్లూరు: కండలేరు ఎడమ కాలువ కింద పుష్కలంగా ప్రభుత్వంపై బురద చల్లేందుకు అవాస్తవాలను సాగు నీరు ప్రవహిస్తూ, రైతులకు ఎటువంటి నీటి ఇబ్బందులు లేవని, పంటలన్నీవచ్చగాకళకళలాడుతున్నాయని, కేవలం కొంతమంది దురుద్దేశపూర్వకంగా, ప్రభుత్వంపై బురద చల్లేందుకు అవాస్తవాలను మాట్లాడుతున్నారని,కొన్ని పత్రికల్లో అసత్యవార్తా కథనాలుప్రచురిస్తున్నారని రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి శ్రీ కాకాని గోవర్ధన్ రెడ్డి పేర్కొన్నారు.కండలేరు ఎడమ కాలువ కింద పంటలు ఎండిపోతున్నాయని, కరెంట్ కనెక్షన్ కట్ చేశారని ఇటీవల పత్రికల్లో వచ్చిన వార్తా కథనాలపై స్పందించిన మంత్రి, వాస్తవాలను తెలిపేందుకు రైతులు, స్థానిక ప్రజా ప్రతినిధులు,మీడియా ప్రతినిధులతో కలిసి మంగళవారం పొదల కూరు మండల పరిధిలోని కండలేరుఎడమ కాలువపరి వాహక ప్రాంతాన్నిసం దర్శించారు. తొలుతఅయ్యగారిపాలెంలో బీరసాగు, మామిడితోటలను, నరసింహ కండ్రికలో నిమ్మతోటను మంత్రి పరిశీలించి, రైతులను అడిగి వివరాలుతెలుసుకున్నారు. అనం తరం కండలేరు జలాశయ పంపు హౌస్‌ను అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి మీడియాతో మాట్లాడుతూ పత్రికల్లో వచ్చిన అవాస్తవ కథనాలు, కొందరు దురుద్దేశ పూర్వకంగా చేసిన అభూత కల్పనలపై స్వయంగా మీడియా వారికి, రైతులకు చూపించి వాస్తవాలు తెలియజేసే ందుకు కండలేరు ఎడమ కాలువపై పర్యటించినట్లు మంత్రి చెప్పారు. రైతులు ఎవరూ కూడా తమ పంటలు ఎండిపోతు న్నాయని ఫిర్యాదు చేయలేదని, కొందరు పనిగట్టుకుని దుష్ప్ర చారం చేశారని మంత్రి చెప్పారు. మోటార్లకు కరెంట్ కనెక్షన్ కట్ చేశారని చెప్పారని, వాస్తవంగా పరిశీలిస్తే ఎక్కడా కరెంట్ కనెక్షన్ కట్ చేయలేదని చెప్పారు. గత ప్రభుత్వ హయాం నుంచి కరెంటు బకాయిలు చెల్లించలేదని, అవి వడ్డీతో కలిపి ఇప్పుడు 9 కోట్ల వరకు అయ్యాయని ,బకాయిలు చెల్లించకపోతే నోటీసులు ఇస్తారు తప్పసాగునీటికి సంబం ధించిఎక్కడా కరెంట్ కనెక్షన్ తొలగిం చరని మంత్రి స్పష్టం చేశారు. కండలేరు ఎడమ కాలువ కింద ఒక పొలాన్ని చూపించి, అది నీరులేక ఎండిపోయిందని పేర్కొన్నారని, వాస్తవంగా అది కండలేరు ఎడమ కాలువ నుంచి నీటి ప్రవాహం లేని పొలం అని మంత్రి వివరించారు. పాత్రికేయులు కూడా వాస్తవాలను గ్రహిం చాలనే ఉద్దేశంతోనే ఈ ప్రాంతానికి తీసుకొచ్చానని, మీడియా మిత్రులు కూడా ఇక్కడ పరిస్థితులను గమనించాలని, కండలేరు ఎడమ కాలువ వివరాలను పూర్తిగా తెలుసుకుని, రైతులకు ,ప్రజలకు తెలిసేలావాస్తవ కథనాలనురా యాలని మంత్రి కోరారు.ఇక్కడ వాస్తవంగా రైతులకు సమస్య ఉంటే తాను రైతుల ను, మీడియా వారిని ఇక్కడికి ధైర్యంగా తీసుకురాగలనా.అని మంత్రి ప్రశ్నిం చారుఈ ప్రాంతంలో ఏఒక్క రైతుకు కూడా ఎటువంటి ఇబ్బందులు లేవని, ఏచిన్న సమస్య ఉన్న తనదృష్టికి తీసుకొస్తారని, వెంటనే తాను పరిష్కరిస్తామని మంత్రి చెప్పారు. కొంతమంది దురుద్దేశం తో అవాస్తవాలను ప్రచారం చేస్తున్నారుతప్పమరొకటి కాదని మంత్రి స్పష్టంచేశారు. మంత్రి వెంట వ్యవసాయ, అనుబం ధరం గాల అధికారులు ఇంజనీర్లురైతులుస్థానికప్రజాప్రతినిధులు ఉన్నారు.

శ్రీ దేశాంబికకు సామూహిక సహస్రనామ కుంకుమార్చన

విశాలాంధ్ర - కావలి: నియోజకవర్గంలోని దగదర్తి మండల పరిధిలోని శ్రీరామాపురం మేజర్ గ్రామపం చాయతీలో కొలువుదీరిన గ్రామ దేవత శ్రీ దేశాంబిక అమ్మవారి దేవస్థానము నందు మంగళవారం సామూహిక సహస్రనామ కుంకుమార్చన శ్రీ దేశ అంబిక చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించారు. శ్రావణమాసంలోని మంగళవారం పురస్కరించుకొని అమ్మవారికి తొలుత పంచామృతాలతో అభిషేకం చేపట్టి వివిధ సుగంధ పుష్పాలతో అలంకరించారు. అనంతరం సహస్ర నామ కుంకుమార్చనలో పాల్గొన్న గ్రామ మహిళలచే భక్తిశ్రద్ధలతో వేదపండితులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. అమ్మవారిని దర్శించుకున్న భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ దేశ అంబికా చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ మెట్టు అమర్నాథ్ రెడ్డి, కార్యదర్శి పెనుమల్లి శేషారెడ్డి, సభ్యులు వెంకట కృష్ణారెడ్డి, పెంచలయ్య, బద్వేల్ గోవర్ధన్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, మల్లికార్జున్ రెడ్డి, కార్యనిర్వాహక సభ్యులు, గ్రామస్తులు, పాల్గొన్నారు.

అభివృద్ధి కార్యక్రమాల నిర్మాణాలకు ఎంపీకు వినతి

విశాలాంధ్ర బ్యూరో - నెల్లూరు: నెల్లూరు రూరల్ నియోజకవర్గంలోని 2వ డివిజన్ పరిధిలోని పెద్ద చెరుకూరు గ్రామంలో పలు అభివృద్ధి పనుల నిర్మాణాల కోసం నెల్లూరు పార్లమెంట్ సభ్యులు, ఇంచార్జ్ ఆదాల ప్రభాకర్ రెడ్డి గారికి ఆ గ్రామస్తులు వినతి పత్రం అందించారు. పెద్ద చెరుకూరు గ్రామానికి చెందిన వైఎస్ఆర్సిపి నాయకులునెల్లూరు పవన్‌కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో గ్రామస్తులుమంగళ వారం నెల్లూరులోని ఎంపీ కార్యాలయంలో ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డిని కలిసి పెద్ద చెరుకూరు గ్రామంలో అవసరమైన అభివృద్ధి కార్యక్రమాల ప్రాధాన్యతను వివరించారు. తమ గ్రామంలో అవసరమైన సిమెంట్ రోడ్లు, సైడ్ డ్రైన్స్ నిర్మాణాల కోసం అవసరమైన నిధులు కేటాయిం చాలని ఈ సందర్భంగా ఎంపీ ఆదాలప్రభాకర్‌రెడ్డికోరారు. గ్రామస్తుల విజ్ఞప్తిమేరకు ఎంపీ ఆదాలప్రభాక ర్‌రెడ్డి స్పందిస్తూ గ్రామంలోని ముఖ్య నాయకులు చర్చించిఏమేరకు నిధులుఅవసరమవుతా యోఅంచనాలురూపొందించి, ఏయేప్రాంతాల్లో అభివృద్ధి కార్యక్రమాలుఅవసరమాతయోగుర్తించినిర్మాణ పనులకుచర్యల తీసుకోవడం జరుగుతుందని హామీఇచ్చారుతమగ్రామ సమస్యలపైతక్షణమేస్పందించి నిధులుమంజూరు చేసి పనఇచ్చినా ఎంపీ ఆదాల ప్రభాకర్రెడ్డికిగ్రామస్తులు ప్రత్యేకతలుతెలిపారు .ఈకార్యక్రమంలో నెల్లూరు విజయ డైరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి నెల్లూరు పవన్ కుమార్ రెడ్డి, రెండవ డివిజన్ కార్పొరేటర్ పి రామ్మోహన్ యాదవ్, ఓ మురళీమోహన్ రెడ్డి, నెల్లూరు ప్రసన్నకుమార్ రెడ్డి పెద్ద చెరుకూరు గ్రామస్తులు పాల్గొన్నారు.

తల్లి, బిడ్డలకు సంపూర్ణ ఆరోగ్యమే లక్ష్యం

- మాసోత్సవంలో అంగన్‌వాడీ సూపర్ వైజర్ కవిత వెల్లడి

విశాలాంధ్ర-నెల్లూరు సిటీ: ప్రతి తల్లి, బిడ్డల ఆరోగ్యమే లక్ష్యమని అంగన్వాడి జి.కవిత పేర్కొన్నారు. స్థానిక కోటమిట్ట సెక్టార్ లో పోషణ మాసోత్సవ సంబరాలను నిర్వహించారు. గర్భిణీలకు, బాలింతలకు పౌష్టికాహారం కిట్లు పంపిణీ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ సెప్టెంబర్ 1 వతేదీ నుంచి 30వతేదీ వరకు జరిగే పోషణ మాసోత్సవాలను పురస్కరించుకొని, సీడీపీవో అన్నపూర్ణ ఆదేశాల మేరకు ఈ సంబరాలు నిర్వహించామని తెలిపారు. కోటమిట్ట సెక్టార్ అంగన్‌వాడీ కేంద్రంలో పొర్లుకట్ట 1,2 సెంటర్ల టీచర్లతో కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. తల్లులు, గర్భవతులకు ఆమె పోషణ మాసోత్సవాల విశిష్ఠతను తెలుసుకోవాలని కోరారు. శిశువు తల్లి గర్భంలో ఉన్నప్పటినుండే తల్లి సరైన పోషకాహారం తీసుకోవడం వల్ల బిడ్డ ఆరోగ్యంగా ఎదుగుదలకు తోడ్పడుతుందన్నారు. గర్భవతులు క్ర మం తప్పకుండా ఐరన్ మాత్రలు, అంగన్వాడి సెంటర్ లో వచ్చే పోషకాహారం తప్పకుండా తీసుకో వాల ని తెలిపారు. అర్హులైన ప్రతీ ఒక్కరూ పోషణ మాసోత్సవాలను సద్వినియోగం చేసుకోవాలని కోరా రు. ఈ కార్యక్రమంలో కోటమిట్ట సెక్టార్ టీచర్లు పద్మావతి, కల్పన, ఆయాలు అనూష, ఈశ్వరి పాల్గొన్నారు.

ఆటో వర్కర్స్ యూనియన్ నూతన కమిటీ ఎన్నిక

విశాలాంధ్ర - కందుకూరు రూరల్ : ఏఐటీయుసి అనుబంధ ఆటో వర్కర్స్ యూనియన్ విప్పగుంట రోడ్డు ఆటో వర్కర్స్ యూనియన్ నూతన కమిటీ పట్టణంలోని సిపిఐ కార్యాలయంలో ఏఐటియుసి కందుకూరు నియోజకవర్గ కార్యదర్శి వై ఆనందం మోహన్ ఆధ్వర్యంలో బల్లిపల్లి మాల్యాద్రి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఏఐటీయూసీ అనుబంధ విప్పకుంట రోడ్డు ఆట వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడిగా చదలవాడ రమేష్ కార్యదర్శిగా గడ్డం రవిని ఏకగ్రీవంగా జరిగిందని ఆయన తెలిపారు. 9 మంది సభ్యులతో నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎందుకు చేయడం జరిగిందని ఆయన తెలిపారు. ఆటో వర్కర్స్ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలు పై నూతన కమిటీ పనిచేయాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి అనుబంధ ఆటో వర్కర్స్ యూనియన్ నాయకులు నజీర్, బెంగుళూరు సుధాకర్ కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు

పెద్దపవనిలో బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారంటీ

విశాలాంధ్ర - లింగ సముద్రం : మండలంలోని పెద్దపవనిగ్రామపంచాయతీ పరిధిలో బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ ప్రోగ్రాం కందుకూరు నియోజకవర్గ ముస్లిం మైనారిటీ సెల్ అధ్యక్షులు సయ్యద్ నాయబ్ నిర్వహించారు.ప్రతి ఇంటింటికి తిరుగుతూ తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వస్తే చేయబోవు పథకాల గురించి ప్రజలకు తెలియజేశారు.ప్రతి పేద కుటుంబానికి సంవత్సరానికి మూడు గ్యాస్ సిలిండర్లు, 18 ససంవత్సరాల నిండిన ప్రతి మహిళకు నెలకు 1500 రూపాయలు , ఇంట్లోఎంతమంది పిల్లలు చదువుకుంటే అంతమందికిఒక్కరికి సంవత్స రానికి 15 వేల రూపాయలు ఇస్తారని ఇంటింటికి తిరుగుతూ తెలియజేశారు.వీరితోపాటు యూనిట్ ఇంచార్జ్ సయ్యద్ రఫీ, బి ఎల్ ఏ లు షేక్ ఖాదర్ బాషా, గిన్నె కొండయ్య తదితరులు పాల్గొన్నారు.

ర్యాలీలో పాల్గొన్న ఇంటూరి నాగేశ్వరరావు

విశాలాంధ్ర - కందుకూరు రూరల్ : తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు అరెస్టు తర్వాత భవిష్యత్తు కార్యాచరణ పై చర్చించేందుకు ఉమ్మడి ప్రకాశం జిల్లా తెలుగు దేశం పార్టీ నేతలు ఈరోజు ఒంగోలులోని బృందావనం ఫంక్షన్ హాల్‌లో సమావేశమ య్యారు. పార్టీ ఎమ్మెల్యేలు, సహచర ఇంచార్జ్‌లతో కలిసి కందుకూరు నియోజకవర్గ ఇన్చార్జ్ ఇంటూరి నాగేశ్వరరావుసమావేశానికి హాజరయ్యారు సమావేశం అనంతరం పార్టీ నేతలు, కార్యకర్తలు నిరసన ర్యాలీ చేపట్టారు. బృందావనం ఫంక్షన్ హాల్ దగ్గర నుంచి జాతీయ రహదారి పైకి వచ్చి త్రోవగుంట వైపు బయలుదేరారు. ముఖ్యమంత్రి జగన్‌కు, వైసీపీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ ముందుకు సాగారు. త్రోవగుంట ఫ్లైఓవర్ వరకు ర్యాలీని కొనసాగించి, అక్కడ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించి కార్యక్రమాన్ని ముగించారు.

ఢాబాలో మద్యం సేవిస్తున్న వ్యక్తులు అరెస్ట్

విశాలాంధ్ర - కావలి: రూరల్ మండలం సర్వాయిపాలెం రోడ్డులోని జాతీయరహదారి పక్కన గల ఆర్.కే. ఫ్యామిలీ ధాబా నందు మద్యం సేవిస్తున్న ఇద్దరు వ్యక్తులపై, ధాబా ఓనర్ పై కేసు నమోదు చేసిన కావలి రూరల్ పోలీసులు రిమాండ్ కు తరలించారు. ధాబాలోకి కస్టమర్లను రాబట్టుకునేందుకు మద్యం తాగిస్తున్నట్లు సమాచారం రావడంతో రూరల్ సిఐ రాజేష్ ఉత్తర్వుల మేరకు కావలి రూరల్ ఎస్సై సుమన్ తన సిబ్బందితో కలిసి సదరు ధాబాను సోదా చేసి ధాబా లో మందు తాగుతున్న ఇద్దరు వ్యక్తులను పట్టు కొని బ్రీత్ అనలైజర్ ద్వారా చెక్ చేసి, ఇద్దరు వ్యక్తుల పైన, ధాబా ఓనర్ వాసు పైన కేసు నమోదు చేసి రిమాండ్‌కు పంపారు. ఈ సందర్భంగా ఎస్సై సుమన్ మాట్లాడుతూ కావలి రూరల్ మండలంలోని జాతీ య రహదారి వద్ద గల ధాబా హెూటళ్ళలో మద్యం తాగించుట, మద్యం అమ్ముట చట్ట ప్రకారం నేరమని, ఎవరైనా నిబంధనలు అధిక్రమించిన చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

మురికి కాలువల నిర్మాణం చేపట్టండి

కార్యదర్శిని కోరిన బాధిత ప్రజలు

విశాలాంధ్ర - అనుమసముద్రంపేట: ఏఎస్ పేట మండల కేంద్రంలో దర్గాకు వెళ్లే ప్రధాన వీధిలో ఆక్రమణలు తొలగించి అనంతరం ఇంతవరకు మురికి కాలువలను ఏర్పాటు చేయలేదని అందువల్ల ఇబ్బందులు పడుతున్నామని వెంటనే మురుగు కాలువల నిర్మాణం చేపట్టాలని బాది త ప్రజలు కార్యదర్శిని కోరారు. మంగళవారం ఏఎస్పేట ఇన్చార్జి కార్యదర్శి పారిశుధ్య పరిస్థితులను పరిశీలించారు. వారం రోజులుగా చెత్త కు ప్పలు తొలగించడం లేదని మురికి నీరు రోడ్లపై పారుతున్నాయని దుర్గంధం వెదజల్లుతోందని స్థానిక ప్రజలు అధికారులు దృష్టికి తెచ్చారు. తాను కొత్తగా బాధ్యతలు చేపట్టానని అవసరమైన పనులు అన్ని చేయిస్తానని కార్యదర్శి వారికి హామీ ఇచ్చారు.

గుండెపోటుతో మున్సిపల్ కార్మికుడు మృతి

విశాలాంధ్ర - కావలి: మున్సిపాలిటీ ఒకటవ డివిజన్ లో ఎఐటియూసి అనుబంధ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ కార్మికునిగా పనిచేస్తున్న చేవూరు సుబ్బయ్య గుండెపోటుతో మరణించాడు. మంగళవారం చేవూరు లోని సుబ్బయ్య నివాసానికి వెళ్ళిన సిపిఐ కావలి నియోజకవర్గ కార్యదర్శి కొప్పోర్తి నాగరాజు, ఒకటవ డివిజన్ శానిటరీ ఇన్స్పెక్టర్ లక్ష్మీ, కార్మిక నాయకులు సుబ్బయ్య పార్థీవ దేహాన్ని దర్శించి నివాళులు అర్పించారు. శానిటరీ ఇన్స్పెక్టర్ లక్ష్మి మట్టి ఖర్చులు కింద నగదును సుబ్బయ్య కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి గుంజి కిషోర్, గౌరవ అధ్యక్షులు మల్లి అంకయ్య, పట్టణ అధ్యక్షులు ఎండ్లూరి ఆదినారాయణ, చేవూరు కొండయ్య, వై.ప్రభావతి, బి.రాజేష్, టి.వెంకటేష్, కే.వేణు, జీవేణు, తదితర మున్సిపల్ కార్మికులు పాల్గొన్నారు.

గ్రామ ప్రజల ఆరోగ్యమే జగనన్న ఆరోగ్య సురక్ష లక్ష్యం: ఎంపీడీఓ

విశాలాంధ్ర -వలేటివారిపాలెం: గ్రామ ప్రజల ఆరోగ్యమే జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమము యొక్క ముఖ్య లక్ష్యము అని ఎంపీడీఓ రఫిక్ అహ్మద్ తెలిపారు. మంగళవారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మండలంలోని సచివాలయ ఎముల కు సంబంధించిన ఏఎన్ఎం, వాలంటీర్లు, పంచాయితీ కార్యద ర్శుల కు జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం పై అవగాహన సదస్సు మండలప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్రం డాక్టర్లు ఈద మణిదీపిక మరియు సిద్ధ శివప్ప ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎంపీడీఓ రఫిక్ అహ్మద్ మరియు తహసీల్దార్ సుందరమ్మ హాజరైనారు ఈ సందర్భంగా అధికారులుఆదేశాల మేరకు ఈ జగనన్న ఆరోగ్య సురక్ష పథకమును విధిగా అమలు చేయాలన్న ఆదేశాల మేరకు ఈ అవగాహన సదస్సును నిర్వహిం చినట్లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల పరిధిలోని అన్ని గ్రామాలలో ఈనెల 3-10-23నుండి 21-10-23వ తేదీ వరకు జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ఇంటిం టికి వెళ్లి సర్వే జరిపి, ఆ సర్వేలో ప్రతి ఇంటి యొక్క అనారోగ్యం యొక్క వివరాలను పొందుపరచాలని తెలిపారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఈ కార్యక్రమంలో గ్రామాలలోని ప్రతి కుటుంబంలో ఏ నెలలో వెళ్లి ఆ కుటుంబంలో ఎంతమంది ఉన్నారు? ఎవరెవరికి సాధారణ జబ్బులు? దీర్ఘకాలిక జబ్బులు? అన్న విషయాన్ని నమోదు చేసుకొని, వెనువెంటనే కేటాయించిన యాప్‌లో అప్లోడ్ చేయాలని తెలిపారు. సర్వే గడువులో యాప్లో కేటాయించిన ప్రకారం సాధారణ జబ్బులకు, దీర్ఘగాలిక జబ్బులకు ఒక ప్రత్యేక ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించడం జరుగుతుందని, ప్రతి వ్యక్తికి అనారోగ్యం లేకుండా చేయడమే ఈ కార్యక్రమము యొక్క ముఖ్య లక్షణం అని వారు తెలిపారు. అత్యవసర దీర్ఘకాలిక వ్యాధులకు ఆరోగ్యశ్రీకు వర్తిం పజేసే ఆసుపత్రులకు రెఫర్ చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ సర్వే జరపడం వల్ల ప్రతి గ్రామములో ఎటువంటి వ్యాధులకు ప్రజలు గురవుతున్నారు? ఈ ప్రజలకు ఎటువంటి వైద్య చికిత్సలు అందించాలి? అవసరమైతే ఆపరేషన్ చేయాలా? అన్న వాటిని అమలు చేసి, గ్రామ ప్రజలందరినీ ఆరోగ్యవంతులుగా చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ-2 అద్దంకి మల్లికార్జున తో పాటు మండల పరిధిలోని పంచాయతీ కార్యదర్శులు, సచివాల యాల లోని ఏఎన్ఎంలు, వలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.